ప్రజాశక్తి

బుధవారం 16 ఆగస్టు 2023

5

పార్వతీపురం మన్యం






ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా అవార్డును అందుకుంటున్న స్థానిక కెజిబివి పాఠశాల ఎస్‌ఓ సిహెచ్ రోహిణి -ప్రజాశక్తి, వీరఘట్టం

పేదరిక నిర్మూలన దిశగా సంక్షేమ పథకాలు

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో హోం మంత్రి తానేటి వనిత



పరేడ్ నిర్వహిస్తున్న మంత్రి వనిత



మాట్లాడుతున్న మంత్రి వనిత



జాతీయ పతకాన్ని వందనం చేస్తున్న మంత్రి వనిత

ప్రజాశక్తి - పార్వతీపురం

అభివృద్ధి, సంక్షేమ రంగాలను రెండు కళ్లుగాగా భావిస్తూ పేదరిక నిర్మూలన దిశగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని రాష్ట్ర హోంశాఖా మంత్రి తానేటి వనిత అన్నారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి వనిత జాతీయ జెండాను ఎగురవేశారు. పెరేడ్ కమాండర్ ఎస్పీ విక్రాంత్‌పాటిల్ నేతృత్వంలో నిర్వహించిన పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం దిశగా ప్రభుత్వ అడుగులను వేస్తుందన్నారు. అందులో భాగంగా ఇటీవల నిర్వహించిన జగనన్నకు సురక్ష కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ప్రతి గ్రామ, వార్డు సచివాలయాల వద్ద శిబిరాలు నిర్వహించి 1,23,329 సేవలు, ధ్రువీకరణ పత్రాలు పంపిణీచేశామన్నారు. "జగనన్నకు చెబుదాం" కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తమ సమస్యలను 1902 టోల్ ఫ్రీ నంబరు ద్వారా నేరుగా తెలియజేసే సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. చదువులకు ఏ ఒక్కరూ దూరం కాకూడదని ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిస్తుందన్నారు. ఈఏడాది టెన్త్ పరీక్షల్లో జిల్లా ప్రథమ స్థానంలో నిలవడం గర్వకారణమని, అదే ఒరవడిని కొనసాగించాలని ఆకాంఓఇంచారు. నాడు - నేడు కార్యక్రమం రెండవ దశ కింద 535 పనులు రూ.144 కోట్లతో మంజూరు చేశామన్నారు. వైద్య రంగంలో సమూల మార్పులకు ప్రభుత్వం నాంది పలికిందన్నారు. ఫ్యామిలి డాక్టర్ విధానంలో జిల్లాలో 700 గ్రామాలో వైద్య బృందాలు పర్యటించి 2.35 లక్షల మందికి వైద్య సేవలు అందించాయన్నారు. ఆరోగ్యశ్రీ పథకం కింద 3,620 శస్త్ర చికిత్సలు నిర్వహించామన్నారు. పార్వతీపురం, సీతంపేటలో రూ.98.52 కోట్లతో మల్టీస్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణం జరుగుతున్నాయని ,భద్రగిరి, సాలూరు, కురుపాం, సీతంపేటలో రూ.48 కోట్లతో ఆసుపత్రుల అప్ గ్రేడేషన్, ఆధునికీకరణ పనులు జరుగుతున్నాయని చెప్పారు. జిల్లా ఆసుపత్రిలో రూ.21.15 కోట్లతో 150 పడకల పెంపు పనులు,వి. ఆధునికీకరణ పనులు రూ.1.81 కోట్లతో జరుగుతున్నాయని తెలిపారు. నాడు నేడు కార్యక్రమంలో భాగంగా 31 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు రూ.18 కోట్లతో పనులు మంజూరు చేయడం జరిగింది. వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌లను రూ.35 కోట్లతో నిర్మంచడం జరుగుచున్నది. టిహెచ్ఆర్‌లో భాగంగా జిల్లాలో 23,812 మంది గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందజేస్తున్నట్టు తెలిపారు. జిల్లాలో 126 క్వింటాళ్ళ చిరుధాన్యాలను పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. వ్యవసాయం రంగంలో ఆధునీకరణలో భాగంగా జిల్లాలో 127 కస్టమ్ హైర్ కేంద్రాలను, 4 సమీకత వ్యవసాయ లాబ్ లను ఏర్పాటు చేసి రైతులకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తున్నట్టు తెలిపారు. రైతు భరోసా పథకం ద్వారా 2022 -23 లో 1,39,505మంది రైతులకు రూ.188 కోట్లు ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు. జిల్లాలో 1076 వ్యవసాయ విద్యుత్ సర్వీసులను విడుదల చేశామన్నారు. వ్యవసాయంతో పాటు వ్యవసాయ అనుబంధ రంగాలైన ఉద్యాన పంటలు, పాడిపరిశ్రమ, మత్స్యపరిశ్రమ దిశగా అడుగులు వేయాలని, ఆదాయ ఆర్జన మార్గాల దిశగా ఆలోచించాలని కోరారు.

జిల్లా వ్యవసాయ ఆధారిత జిల్లా అని, జలవనరులు పుష్కలంగా ఉన్నాయని, వీటిని మరింత సమర్ధవంతంగా ఉపయోగించుకుని ప్రతి ఎకరాకు నీరు అందించి సశ్యశ్యామలం చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. జిల్లాలో 4 మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్టుల ఆధునికీకరణ పనులను రూ.154 కోట్లతో చేపట్టామన్నారు. ప్రతి ఒక్క ఇంటికి తాగు నీటి సరఫరా



నృత్యం చేస్తున్న విద్యార్థినులు



సాంస్కృతిక ప్రదర్శనలతో అరించిన విద్యార్థినులు

చేయాలని నిర్ణయించామని, ఇందులో భాగంగా జల జీవన్ మిషన్ కార్యక్రమం కింద 2024 నాటికి నీటి సరఫరా చేయడంలో భాగంగా 2859 పనులు చేపట్టి ఇప్పటి వరకు 1,36,246 ఇళ్లకు కొళాయిలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. జిల్లాలో 27,142 మందికి ఇళ్లు మంజూరు చేయగా, ఇప్పటి వరకు 11,705 గహాల నిర్మాణం పూర్తి అయ్యాయి. ఇళ్ల నిర్మాణంలో రాష్ట్రంలోనే మూడవ స్థానంలో నిలిచిందన్నారు. జిల్లాలో 30 వేల మంది గిరిజనులకు 81 వేల ఎకరాల్లో ఆర్ఓఎఫ్ఆర్ కింద పట్టాలు జారీ చేశామన్నారు. జిల్లాలో 311 గ్రామ, వార్డు సచివాలయాల భవనాలు, 302 రైతు భరోసా కేంద్రాలు, 192 వై.యస్.ఆర్ ఆరోగ్య కేంద్రాలు, అంగన్వాడీ కేంద్రాలను రూ.231 కోట్లతో మంజూరు చేశామన్నారు. జిల్లాలో 182 మొబైల్ టవర్లు నిర్మాణానికి స్థలాలను మంజూరు చేయగా, వీటిలో 19 టవర్లు పూర్తి చేసి సిగ్నల్స్ ను అందించామన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అందిన విన్నపాల మేరకు 2,363 పనులను రూ.59 కోట్లతో మంజూరు చేశామన్నారు. జిల్లా గుండా విశాఖపట్నం - రాయిపూర్ జాతీయ రహదారి పనులు పూర్తి కావస్తుండటం శుభసూచకమన్నారు. రైల్వే లైను మూడో పనులు సైతం శరవేగంగా సాగడమే కాకుండా పార్వతీపురం రైల్వే స్టేషన్ అభివద్ధి చెందడం సంతోషదాయకం. గతంలో రహదారి లేని అనేక గ్రామాలకు రహదారుల సౌకర్యం వచ్చిందన్నారు. అటవీ ప్రాంతంలో 52 రహదారుల నిర్మాణానికి అటవీ అనుమతులు ఏడాది కాలంలో మంజూరు చేశామన్నారు. ఉపాధి హామీ వేతనదారులకు 87 లక్షల పని దినాలు కల్పించామన్నారు.

జిల్లాలో పారిశ్రామికీకరణ ఆవశ్యకత ఉందన్నారు. పాచిపెంట మండలంలో ఇండస్ట్రియల్ పార్క్, సీతంపేట మండలం పనుకువలస వద్ద 30 ఎకరాల్లో ఎంఎస్ఎంఇ పార్కు ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేశామన్నారు. జిల్లాలో ఇప్పటి వరకూ 130 గ్రామాల్లో 77,770 ఎకరాల్లో రీ సర్వే పూర్తి చేశామన్నారు. జిల్లాకు పర్యాటకంగా ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు. సీతంపేట మండలం అడాలి వ్యూపాయింట్ అభివృద్ధితోపాటు, సీతంపేటలో గిరిజన మ్యూజియం ఏర్పాటు, గుమ్మలక్ష్మీపురం మండలం ఎస్.కె.పాడులో పర్యాటక అభివృద్ధికి అడుగులు వేస్తున్నామన్నారు. యువతకు ఉపాధి కల్పించే ఉద్దేశ్యంతో జిల్లాలో 4 నైపుణ్య అభివద్ధి సంస్థలను ఏర్పాటు చేయడమే కాకుండా జాబ్ మేళాలను నిర్వహిస్తుందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 13 జాబ్ మేళాలు నిర్వహించి 2,164 మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించామని చెప్పారు. యువతలో ఉన్న క్రీడా నైపుణ్యాలకు పదును పెట్టి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సహించుటకు ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని అక్టోబరు 2వ తేదీన ప్రారంభించి 46 రోజుల పాటు సచివాలయం, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు నిర్వహిస్తుందన్నారు.

జిల్లాకు అవార్డులు రివార్డులు

నూతనంగా ఏర్పడిన జిల్లా అయినప్పటికి వైద్య ఆరోగ్య శాఖకు "ఆయుష్మాన్ ఉత్కర్ష్ పురస్కార్", సాలూరు మున్సిపాల్టీకి "స్వచ్ఛ సర్వేక్షణ్" అవార్డు, జోగుంపేట పంచాయతీకి "జాతీయ పంచాయతీ" అవార్డు, ఆశావాహ జిల్లాకు నీతి ఆయోగ్ ప్రశంసలతో పాటు అదనంగా మూడు కోట్ల రూపాయల ప్రోత్సాహం, రాష్ట్ర స్థాయిలో 8 ఉత్తమ పాఠశాలల్లో "మన జిల్లాకు చెందిన 4 పాఠశాలలు" ఎంపిక మనందరికి గర్వకారణమని ఇందుకు జిల్లా యంత్రాంగానికి అభినందనలు తెలిపారు. జిల్లా సర్వతోముఖాభివృద్ధికి సహకరిస్తున్న ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, స్వచ్ఛంద సేవా సంస్థలకు, ఉద్యోగులకు, యువతకు, మహిళలకు, అభినందనలు తెలిపారు.

ఆకట్టుకున్నట్టు ప్రదర్శనలు, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

77 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జట్టు ఆశ్రమం, సొంబర మాస్టారు బృందం, కె.జి.బి.వి. జోగంపేట విద్యార్థినులు, కెజిబివి గరుగుబిల్లి పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను అలరించారు. అలాగే వైద్య, ఆరోగ్య శాఖ,



పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న మంత్రి



మొదటి బహుమతి సాధించిన డిఆర్‌డిఎ శకటం

ఐసిడిఎస్, అగ్రికల్చర్, ఫిషరీస్, విద్యాశాఖ, ఐటిడిఎ, గృహ నిర్మాణ శాఖ, విపత్తుల నిర్వహణ శాఖల శకటాలను ప్రదర్శించారు. అందులో విద్యాశాఖ శకటానికి మొదటి బహుమతి, జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ శకటానికి రెండో బహుమతి, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా విభాగానికి మూడో బహుమతి, ఐసిడిఎస్ శకటానికి నాలుగో బహుమతి గెలుచుకున్నాయి. అనంతరం ఉత్తమ సేవలందించిన జిల్లా అధికారులకు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. మత్స్య శాఖ, ఐటిడిఎ పార్వతీపురం, జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ, ఉద్యాన శాఖ, పట్టు పరిశ్రమ శాఖ, విద్యార్థుల శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, మెప్మా, వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ, ఆప్కో, వైద్య ఆరోగ్య శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్, ఎస్.పి. విక్రాంత్ పాటిల్ సందర్శించారు. స్టాల్స్ ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, ఎమ్మెల్యేలు ఎ.జోగారావు, వి. కళావతి, పి.పుష్ప శ్రీవాణి, టిడ్కో చైర్మన్. జె.ప్రసన్నకుమార్, దాసరి కార్పొరేషను చైర్‌పర్సన్ ఆర్.రమాదేవి, జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, ఎస్.పి. విక్రాంత్ పాటిల్, పిఒ సి విష్ణు చరణ్, పాలకొండ సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, ఎఎస్పి ఒ.దిలీప్ కుమార్, ఆర్‌డిఒ కె.హేమలత, దిశ డిఎస్‌పి హర్షిత చంద్ర, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.



రాష్ట్రహోంశాఖా మంత్రి టి.వనిత చేతులు మీదుగా ప్రశంసా పత్రాలు అందుకుంటున్న (కుడి నుంచి ఎడమకు) ఐటిడిఎ పిఒ విష్ణుచరణ్, సబ్‌కలెక్టర్ నూరల్ కమర్, ఆర్‌డిఒ హేమలత, పంచాయతీరాజ్‌శాఖ ఎస్ఇ కృష్ణాజీ, డిఇఒ ప్రేమ్‌కుమార్, డిఆర్‌డిఎ పీడీ కిరణ్‌కుమార్, డ్వామా పీడీ రామచంద్రరావు, ఐసిడిఎస్ పిడి విజయగౌరి, రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ శ్రీరాములు, డిపిఒ సత్యనారాయణ, డిసిహెచ్ఎస్ వాగ్దేవి, సీతంపేట ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, నేత్ర వైద్యనిపుణులు యాళ్ల వివేక్

టిడిపికి మరో కొత్త ఆశావాహి

ప్రజాశక్తి-పాలకొండ/పాలకొండ రూరల్

తెలుగుదేశం పార్టీ పాలకొండ ఎస్‌టి నియోజకవర్గం టిక్కెట్ కోసం ఇప్పటికే అనేక మంది ఆశావాహులు పోటీపడుతున్న విషయం తెలిసిందే. ప్రస్తుత టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి నిమ్మక జయకృష్ణతో పాటు పడాల భూదేవి, గేదెల రవి, నిమ్మక స్వాతి పేర్లు కొద్ది రోజుల వరకు వినిపించాయి. అయితే గత వారం రోజుల నుంచి మరో కొత్త పేరు ప్రచారంలోకి వచ్చింది. కొత్తూరు మండలం ఆమె సొంత ప్రాంతం కావడం, రాజాంలో స్థిరనివాసంగా ఉన్న తేజావతి పేరు తెరపైకి వచ్చింది. ఈమె వంగర మండలం అరసాడ ప్రభుత్వ పాఠశాలలో ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంగా పనిచేస్తున్నారు. ఈమె భర్త బొబ్బిలి విద్యుత్ శాఖ కార్యాలయంలో జెఇగా పనిచేస్తున్నారు. అయితే భామిని, వీరఘట్టం మండలాల్లో ఈమె భర్తకు మద్దతు ఉండడంతో పాటు ఉపాధ్యాయ సంఘాలు మద్దతుతో ఈమె టిక్కెట్ కోసం పోటీపడుతున్నట్టు తెలుస్తోంది. రాజాంలో స్థిరనివాసంగా ఉండడంతో ఈ ప్రాంత టిడిపికి చెందిన ముఖ్యనేత కిమిడి కళావెంకటరావు ఆశీస్సులు కూడా ఉన్నట్టు తెలుస్తోంది. అలాగే ఇటీవలే రాష్ట్ర పార్టీ అధ్యక్షులు అచ్చెంనాయుడును కలిసి మద్దతు కోరినట్టు సమాచారం. ఆయితే ఇద్దరు నేతలు కూడా సానుకూలంగా స్పందించినట్టు తెలుస్తోంది. మరోపక్క బొబ్బిలి ప్రాంతానికి చెందిన బేబినాయన కూడా వీరితో మంచి సత్సంబంధాలున్నట్టు సమాచారం. టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి జయకృష్ణకు టిక్కెట్ ఇవ్వొద్దని ఇప్పటికే ఒకవర్గం బలంగా వాదన వినిపిస్తున్నారు. అయితే ఏకపక్ష నిర్ణయంతో తమకు ఇవ్వాలని ఆమె కళావెంకటరావును కోరినట్టు తెలుస్తోంది. తన నిర్ణయాన్ని చెప్పాల్సి వచ్చేటప్పుడు ఇన్‌ఛార్జి టిక్కెట్ మార్చితే కచ్చితంగా అధినేత దృష్టికి తీసుకువెళ్తానని భరోసా ఇచ్చినట్టు తెలుస్తోంది. ఏదిఏమైనా పార్టీలో ఆశావాహులు ఎక్కువ అవ్వడంతో పార్టీలో ఉన్న క్యాడర్ అయోమయానికి గురవుతున్నారు. పార్టీ నాయకత్వం దీనిపై ఇప్పటికైనా స్పష్టత ఇవ్వాలని ఆ పార్టీలోనే చర్చించుకుంటున్నారు.



అచ్చెన్నాయుడును కలిసిన తేజావతి

సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

ప్రజాశక్తి - పాలకొండ రూరల్

సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 17న కలెక్టరేట్ వద్ద తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి అర్త మూడి లక్ష్మణరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు పట్టణంలో మంగళవారం విస్తృతంగా కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలని, పెండింగ్‌లో ఉన్న క్లైములు కార్మికులకు వెంటనే చెల్లించాలని తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పట్టణం భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రతినిధులు కొల్లి భీమ, కె.శంకర్రావు, జి.రమణ, పి.పాపారావు, ఎం.రమేష్, డి.గణేష్, జి.హరిబాబు, జి.జగన్నాథం, జి.చిన్నారావు, ఎస్.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హక్కుల రక్షణకు పోరాడాలి

ప్రజాసంఘాల ఆధ్వర్యాన పలుచోట్ల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



సాలూరులో జెండా ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు ఎన్‌వై నాయుడు

ప్రజాశక్తి - కొమరాడ

గిరిజనులకు, దళితులకు రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కాపాడుకునే దిశగా భవిష్యత్తులో పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఐద్వా నాయకులు వి.ఇందిర పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక కొత్త దళిత వీధిలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆమె ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఇందిరతో పాటు సిఐటియు నాయకులు కొల్లి సాంబమూరి, స్థానిక నాయకులు గొర్లి గంగరాజు, విజయ మాస్టర్ మాట్లాడుతూ దళితులకు రిజర్వేషన్లు పగడ్బందీగా అమలు చేయాల్సిన అవసరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఎంతైనా ఉందని అన్నారు. దళితులపైన దాడులు ఆపి వారికి రావాల్సిన నిధులు సక్రమంగా ఖర్చు పెట్టాలని, వారికున్న చట్టాలు పగడ్బందీగా అమలు చేయాలని కోరారు. 77వ స్వాతంత్రం దినోత్సవం స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళితులకు అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో అలసింగి మోహన్‌రావు, గుత్తా వెళ్లి ముసలయ్య, మాజీ సర్పంచ్ కొత్తవిల్లి చిన్నయ్య, యూత్ సభ్యులు కొత్తవిల్లి సుధా, జొన్నాడ సురేష్, అలజంగి ప్రసాదరావు, సిల్లా రాజు, నిడగంటి రాము, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గుమ్మలక్ష్మీపురం : స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్లు అవుతున్నా మన్య ప్రాంతంలో గిరిజనులు అభివృద్ధికి నోచుకోక నేటికి దుర్భర జీవనం గడుపుతున్నారని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కోలక అవినాష్ అన్నారు. స్థానిక ఆదివాసీ గిరిజన సంఘం కార్యాలయం ఆవరణంలో జాతీయ జెండా పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తూ గిరిజనులకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం లేకుండా చేస్తున్నారని దుయ్యబట్టారు. గిరిజనులకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాలను పటిష్టంగా అమలు చేసి సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందించిన నాడే నిజమైన స్వాతంత్ర ఫలాలు అందుతాయని అన్నారు. ఐక్యంగా ఉంటూ గిరిజన హక్కులకై పోరాడుదాం అంటూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం కోశాధికారి మండంగి రమణ, సిఐటియు మండల కార్యదర్శి కె గౌరీశ్వర రావు, ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు ఎం సన్యాసిరావు, భీమారావు, బిడ్డిక సత్యం, కార్యకర్తలు, పాల్గొన్నారు.

బలిజిపేట : స్థానికప్రజా సంఘాల కార్యాలయంలో జాతీయ జెండా ఎపి రైతు సంఘం జిల్లాఉపాధ్యక్షులు గేదెల సత్యనారాయణ ఎగురవేశారు. అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యమ్మల మన్మధరావు రాజ్యాంగ పీఠిక చదివి ప్రమాణం చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ దేశాన్ని మత ప్రాతిపదికన చీల్చి పేదల బతుకు నాశనం చేస్తున్నారు. వ్యవసాయ నల్ల చట్టాలు తెచ్చి వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టి రైతు ఆత్మహత్యకు కారణమయ్యారన్నారు. మణిపూర్‌లో రెండు తెగల మధ్య గొడవ సృష్టించి మహిళలను నగ్నంగా ఊరేగించే సాంస్కతికి మన భారతదేశం వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. కావున నిజమైన స్వాతంత్రం కోసం మరో పోరాటం జరగాలని, ప్రజలందరికీ రాజ్యాంగం కల్పించిన అన్ని హక్కులు కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామంలో ర్యాలీ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వంజరాపు సత్యం నాయుడు, నల్ల ఈశ్వరరావు, రైతు సంఘం మండల కార్యదర్శి బలగ సత్యనారాయణ, బొద్దాన భానుమూర్తి, పీసా వెంకటస్వామి, గంట్యాడ బలరామునాయుడు, నారాయుడు, ప్రసాదు, కూర్మ పాల్గొన్నారు.



కొమరాడ : కార్యక్రమంలో మాట్లాడుతున్న ఐద్వా నాయకులు ఇందిర

సాలూరు రూరల్ : స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో పెట్టుబడిదారులపైనా, వారికి కొమ్ముకాస్తున్న పాలకవర్గాల వారిపైనా పోరాటాలు కొనసాగి సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్ వై నాయుడు పిలుపునిచ్చారు. మండలంలో మామిడిపల్లి మూడు రోడ్ల కూడలిలో ముంగరమ్మతల్లి ఆటో వర్కర్స్‌తో కలిసి జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ సంపదను పాలకులు వారికి అనుకూలంగా ఉండే కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని, ఇటువంటి విధానాలపై ప్రజలంతా ఐకమత్యంతో పోరాడాలని, అప్పుడే మనకు నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్టని తెలిపారు. అనంతరం ఇటీవల మృతి చెందిన ఆటో కార్మికుడు జారజాపు శ్రీనుకు నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు జరాజపు జ్యోతిష్యరావు, అప్పల రాజు, మహేష్, శ్రీను, రమేష్ అంగన్వాడీ నాయకులు నారాయణమ్మ, కుమారి పాల్గొన్నారు.

పార్వతీపురంరూరల్ : స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తితో రైతు ఉద్యమాలకు రైతులంతా ఏకమై రైతు సమస్యలను పరిష్కరించేందుకు సిద్ధం కావాలని జిల్లా రైతు సంఘం సమన్వయ కమిటీ కన్వీనర్ బంటు దాసు అన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కె ఎం పిలుపు మేరకు మోడీ హటావో దేశ బచావో నినాదం పేరిట బంటువాని వలసలో జరిగిన సమావేశానికి రైతు సంఘం సమన్వయ కమిటీ సభ్యులు బుడితి అప్పలనాయుడు అధ్యక్షత వహించగా, సమన్వయ కమిటీ సభ్యులు కోరంగి మన్మధరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బంటు దాసు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రైతులకు నష్టాన్ని కలిగించే నల్ల చట్టాలను అమలు చేస్తూ వ్యవసాయాన్ని నిర్వీర్యం చేసే పనిలో ఉంది తప్ప రైతాంగ సమస్యలు పరిష్కారానికి ఎటువంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. రైతులంతా ఏకమై స్వాతంత్ర ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని మోడీని గద్దె దింపి దేశాన్ని రక్షించాలని కోరారు. కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు పి. సంఘం, రైతులు, పాల్గొన్నారు.



బలిజిపేటలో ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజాసంఘాల నాయకులు



కృష్ణమూర్తిని సన్మానిస్తున్న మాజీ ఎంపి బొత్స ఝాన్సీలక్ష్మి

కృష్ణమూర్తికి మాజీ ఎంపి సన్మానం

ప్రజాశక్తి - పార్వతీపురంటౌన్

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం విజయనగరంలోని సీతం కాలేజీలో పార్వతీపురం పట్టణ పోలీస్ స్టేషన్‌లో వృద్ధ మిత్ర కోఆర్డినేటర్‌గా సేవలు నిర్వహిస్తున్న కె.కృష్ణమూర్తి చేసిన సేవా కార్యక్రమాలకు గాను మాజీ ఎంపి, సత్య గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ సెక్రటరీ బొత్స ఝాన్సీ కృష్ణమూర్తి మనంగా సన్మానించి మెమొంటోను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కృష్ణమూర్తి ఏ ప్రాంతంలో పనిచేసిన ఆయా పరిసర ప్రాంతాల్లోని పేదలకు, వృద్ధులకు, మహిళలకు చిన్నారులకు ఎన్నో విధాలుగా సహాయ సహకారాలు అందించారని, ఆయనను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని, ఇతరులకు సహాయపడుతూ సమాజసేవ చేయాలని అన్నారు. కార్యక్రమంలో సత్య గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం.శశి భూషణ్ రావు, సత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎం.వి .సాయి దేవమని, బి.సూరపు నాయుడు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




పేదలకు ఆహారపొట్లాలు అందజేస్తున్న జనసేన నాయకులు మోహనరావు

స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తితో అన్నదానం

ప్రజాశక్తి - పార్వతీపురం

స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తితో స్థానిక జిల్లా కేంద్ర ఆస్పత్రి ఆవరణలో జనసేన నియోజకవర్గ నాయకులు అక్కివరపు మోహనరావు సౌజన్యంతో మంగళవారం అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మోహనరావు మాట్లాడుతూ జిల్లెళ్ళమూడి అమ్మ సేవా సమితి వ్యవస్థాపకులు గంట్యాడ చిన్నంనాయుడు, టెలిగ్రీ తెలుగు పండిట్ల కలిసి ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆసుపత్రిలో రోగులు, వారిని పరామర్శకు వచ్చినవారికి అన్నం పెట్టడమనేది మహా అదృష్టమైన కార్యక్రమముగా కొనియాడారు. ఈ సందర్భంగా ఈరోజు 300 మందికి ఆహార పొట్లాలను అందజేశారు. కార్యక్రమానికి ముందు జనసేన కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఆగూరు మని, దుర్గాప్రసాద్, బి ప్రసాద్, జి.నాగరాజు, తిరుపతి, కేశవరావు, శంకర్, పవన్, జనసేన కార్యకర్తలు, జిల్లెళ్ళ మూడు అమ్మ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.



పిఒ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న శ్యామలరావు

ఉత్తమ గోడౌన్ ఇన్‌ఛార్జిగా శ్యామలరావు

ప్రజాశక్తి - సాలూరు

స్థానిక జిసిసి ఎంఎఫ్ఎ గోడౌన్ ఇంఛార్జి జి.శ్యామలరావు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఐటిడిఎ పిఒ విష్ణు చరణ్ చేతుల మీదుగా ఉత్తమ గోడౌన్ ఇంఛార్జిగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఐటిడిఎ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన వేడుకల్లో పిఒ విష్ణు చరణ్ శ్యామలరావును అభినందించారు. స్థానిక జిసిసి బ్రాంచ్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఎంఎఫ్ఎ గోడౌన్ ఇంఛార్జి గా శ్యామలరావు సేవలకు గుర్తింపుగా డిఎం మహేంద్ర కుమార్ సిఫార్సు చేశారు.

కోడూరుకు సన్మానం

ప్రజాశక్తి -సాలూరు

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం స్థానిక అర్బన్ కోపరేటివ్ బ్యాంక్ కార్యాలయం పలువురు సామాజిక కార్యకర్తలను బ్యాంక్ చైర్మన్ జర్జాపు ఈశ్వరరావు, డైరెక్టర్లు సన్మానించారు. పట్టణంలో గత కొన్నేళ్లుగా నిరుపేద వృద్ధులకు, వికలాంగులకు ఆహారం పంపిణీ చేస్తున్న సామాజిక కార్యకర్త కోడూరు సాయి శ్రీనివాసరావు, నవజీవన్ అనాధ ఆశ్రమం నిర్వాహకులు చిన్నమ్మలు, సీనియర్ సిటిజన్స్ నర్సింహమూర్తి, కూనిశెట్టి జెట్టి దొరను సన్మానించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు పిరిడి రామకృష్ణ, యశోదకృష్ణ, బ్యాంక్ కార్యదర్శి బి.వేణుగోపాలరావు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ సచివాలయ సంఘం ఎన్నిక ఏకగ్రీవం

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

మండలంలోని గ్రామ సచివాలయ సంఘం ఎన్నికలు మంగళవారం స్థానిక బిఎస్ఆర్ కళింగ వైశ్య కల్యాణ మండపంలో జరిగాయి. మండల అధ్యక్షులుగా నిమ్మక మహేష్, ప్రధాన కార్యదర్శిగా ఆరిక నరేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉప అధ్యక్షులుగా గుమ్మలక్ష్మీపురం సచివాలయ మహిళా పోలీస్ ఎ.లక్ష్మి, జాయింట్ సెక్రటరీగా కోలక బలరాం, ట్రెజరర్‌గా బాబురావు, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీగా రామచంద్రరావు ఎంపిక చేయబడ్డారు. అలాగే ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా విజయ (ఎఎన్ఎం), విజయ (విఎఎ), దేవకుమార్, సురేష్, సంపత్, నిఖిల్, కృష్ణ, శ్రీలక్ష్మి, రమేష్‌ను ఎన్నుకున్నారు.

ప్రత్యేక గస్తీ బృందాలు ఏర్పాటు : సిఐ

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

గుమ్మలక్ష్మీపురం, ఎల్విన్ పేట పరిసర ప్రాంతాల్లో గత కొన్ని రోజులుగా చిన్నచిన్న దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో రాత్రి సమయాల్లో ప్రత్యేక గస్తీ బృందాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సిఐ పి.సత్యనారాయణ తెలిపారు. ప్రజలు, ముఖ్యంగా అవకాశం ఉన్నవారు గ్రామా వీధుల్లో ఇంటి ముందు భాగాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడంతో పాటు అవి పని చేస్తున్నాయా లేవా అని తనిఖీ చేసుకోవాలని, గ్రామంలోకి కొత్తవారు ఎవరైనా కనిపించినా, అనుమానం వచ్చినా, 9704958869, 9440795948. ఫోన్ నెంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలు



జెండాను ఎగురవేస్తున్న ఎస్పీ విక్రాంత్‌పాటిల్

ప్రజాశక్తి -పార్వతీపురం రూరల్

దేశం కోసం సర్వస్వం అర్పించిన త్యాగధనుల స్ఫూర్తితో దేశ పౌరులకు సేవలు అందించేందుకు జాతికి అంకితం కావాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా పోలీసు కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న వివిధ విభాగాలు, జిల్లా పోలీస్ కార్యాలయం సిబ్బంది ఎస్బి, డిసిఆర్బి సిబ్బంది పాల్గొని జెండా వందనం చేసినారు. జెండావందన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఒ. దిలీప్ కిరణ్ గారు, ఎఎస్పీ సునీల్ షరోన్., ఐపిఎస్ గారు, ఎఆర్ ఆర్ఐలు శ్రీరాములు, కుమార్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కోర్టు ప్రాంగణంలో...

స్థానిక న్యాయస్థానాల సముదాయ ప్రాంగణంలో రెండవ అదనపు జిల్లా జడ్జి ఎస్ దామోదర్ రావు జాతీయ పథకావిష్కరించారు. సీనియర్ సివిల్ జడ్జి జి యజ్ఞ నారాయణరావు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ రమేష్ తో పాటు సిబ్బంది సీనియర్ న్యాయవాదులు న్యాయవాదులు పాల్గొన్నారు.

డిఎఫ్ఒ కార్యాలయంలో...

స్థానిక జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో డిఎఫ్ఒ జిఎపి ప్రసూన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో పలుచోట్ల సంచరిస్తున్న వన్యప్రాణులతో పాటు ఆయా ప్రాంత ప్రజల సంరక్షణకు అహర్నిశలు కషి చేయాలని కోరారు. కార్యక్రమం లో పార్వతీపురం, పాలకొండ డివిజన్ రేంజ్ అధికారులు ఫారెస్టు రేంజ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

మండలంలో పలుచోట్ల

మండలంలోని పలుచోట్ల స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ శివన్నారాయణ, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి మజ్జి శోభారాణి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ జి.రామారావు జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే చిన్న బండపల్లి ఎంఇపి స్కూల్లోలో సర్పంచి గండి శంకరరావు, వైస్ ఎంపిపి బంకురు రవికుమార్ పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. వెంకంపేటలో జరిగిన కార్యక్రమంలో సర్పంచి తీళ్ల కృష్ణారావు, వైస్ ఎంపిపి సిద్ధా జగన్నాధ రావు, అడ్డాపు సీల పంచాయతీ కోటవానివలసలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ గౌతమి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో భాగంగా గ్రామంలో సేవలు అందిస్తున్న పూడి వెంకటనాయుడు మాస్టర్ సేవలను కొనియాడుతూ గ్రామ యువత సన్మానించారు. పెద్దబొండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో గ్రామస్తులు పాఠశాల విద్యార్థుల వినియోగార్థం మొక్కలు అందించారు.

ఆటో యూనియన్ ఆధ్వర్యంలో...

స్థానిక మెయిన్ రోడ్డు పాతబస్టాండ్ ఆవరణలో జై దుర్గా భవానీ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో, జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. వేడుకల్లో. యూనియన్ అధ్యక్షుడు, ఎస్ యుగందర్, వైస్ ప్రెసిడెంట్, ఎస్ చిన్నా, సెక్రటరీ సిహెచ్ నర్సింహులు, కె రాజు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

పాలకొండ : స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సబ్ కలెక్టర్ నూరుల్ కమర్ జెండా ఆవిష్కరించగా, స్థానిక డిఎస్‌పి కార్యాలయం దగ్గర డిఎస్‌పి జి.కృష్ణారావు, మాజీ సైనిక ఉద్యోగుల సంఘం కార్యాలయం వద్ద ఎంఎల్‌సి పాలవలస విక్రాంత్, స్థానిక కోర్టులో జడ్జి విజయ్‌మోహన్, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ సోమేశ్వరరావు, పోలీస్‌స్టేషన్‌లో సిఐ జి.మురళీధర్, ఫారెస్టు కార్యాలయంలో ఫారెస్టు రేంజర్ తవిటినాయుడు, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి బొమ్మాళిభాను, నగర పంచాయతీ కార్యాలయంలో నగర పంచాయతీ చైర్‌పర్సన్ యందవ రాధాకుమారి జెండా ఆవిష్కరించారు. స్థానిక ఆటో స్టాండ్ దగ్గర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాల రమణారావు జెండా ఆవిష్కరించారు. టిడిపి కార్యాలయం వద్ద టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి నిమ్మక జయకృష్ణ జెండా ఎగురవేశారు.

ఐటిడిఎ వద్ద...

బెలగాం : స్థానిక ఐటిడిఎ కార్యాలయం వద్ద పిఒ సి.విష్ణుచరణ్ జాతీయ పతాకాన్ని విష్కరించారు. ఈ సందర్భంగా ఐటిడిఎ ప్రగతిని చదివి వినిపించారు. అనంతరం పలువురు అధికారులకు ప్రసంసాపత్రాలను అందజేశారు.

సాలూరు: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పట్టణంలో ఘనంగా జరిగాయి. మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ పువ్వల ఈశ్వరమ్మ జెండా ఆవిష్కరణ చేశారు. వైస్ చైర్మన్ వంగపండు అప్పలనాయుడు, ఇంఛార్జి కమిషనర్ రాఘవాచార్యులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు. తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో తహశీల్దార్ బాలమురళీకష్ణ, టౌన్ సిఐ కార్యాలయం ఆవరణలో సిఐ సిహెచ్.శ్రీనివాసరావు, అర్బన్ కోపరేటివ్ బ్యాంక్ లో అధ్యక్షుడు జర్జాపు ఈశ్వరరావు, ఫారెస్టు రేంజ్ కార్యాలయం లో రేంజ్ అధికారి కె.రామారావు, సిసి కార్యాలయం లో బిఎం జె.రామారావు, శ్రీ వెంకట విద్యాగిరి పాఠశాల లో ప్రముఖ వ్యాపారవేత్త మండవిల్లి వెంకటేశ్వరరావు జెండా ఆవిష్కరణ చేశారు. లయన్స్ క్లబ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో క్లబ్ అధ్యక్షుడు కర్రి వెంకట్రావు పతాకావిష్కరణ చేశారు.ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది.

బలిజిపేట : స్థానిక పోలీస్ స్టేషన్, మండల పరిషత్ కార్యాలయం, రెవెన్యూ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణ ఆయా అధికారులు, ఎంపిపి గుడివాడ నాగమణి, జెడ్‌పిటిసి అలజంగి రవికుమార్ సమక్షంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ విజయలక్ష్మి, తహశీల్దార్ అప్పలరాజు, ఎస్సై ఎన్.ప్రశాంత్ కుమార్, ఇతర మండల స్థాయి అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

సీతానగరం : మండలంలోని పలు గ్రామాల్లో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి రవణమ్మ జెండాను ఎగరవేశారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ ఎన్‌వి రమణ, ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ప్రిన్సిపల్ త్రినాధ, అంబేద్కర్ గురుకుల పాఠశాల వద్ద ప్రిన్సిపల్ జి.ఈశ్వరరావు, జెడ్పీ హైస్కూల్ వద్ద హెచ్‌ఎం ఇ. ప్రసన్నలక్ష్మి ఆధ్వర్యంలో జెండా ఎగరవేశారు. సీతానగరం, పెదలంకలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యాధికారులు కె.శిరీష, ఎం.రాధాకాంత్ ఆధ్వర్యంలో జెండాలు ఎగరవేశారు. గ్రామ సచివాలయాల వద్ద ఆయా గ్రామ సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు జెండాలు ఎగరవేశారు.

సీతంపేట : స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ కొండపల్లి సత్యం, పెద్దూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు నెల్లి సత్యం, నాయుడు హెచ్‌ఎం ప్రసాదు, భారతి ఇంటర్నేషనల్ స్కూల్లో ప్రిన్సిపల్ నవీన్ కుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వైస్ ప్రిన్సిపాల్ ప్రభాకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

కురుపాం : స్థానిక కోర్టు ఆవరణలో ఇన్‌ఛార్జి న్యాయమూర్తి డి.సౌజన్య జెండాను ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఒ వివి శివరామప్ప, రెవెన్యూ కార్యాలయం వద్ద తహశీల్దార్ ఆర్.రమేష్ కుమార్, ఆర్‌డబ్ల్యుఎస్ సబ్ డివిజన్ కార్యాలయంలో డిఇ కె..నాగేశ్వరరావు, అటవీ శాఖ కార్యాలయంలో రేంజర్ పి. ఏడుకొండలు, పలు పాఠశాలల్లో, గ్రామ సచివాలయల్లో జాతీయ జెండాను ఎగురవేశారు.

విజ్ఞాన భారతిలో జెండా ఆవిష్కరించిన వీరేశ్ చంద్ర దేవ్

టిడిపి నాయకులు వైరచర్ల వీరేశ్ చంద్ర దేవ్ స్థానిక విజ్ఞాన భారతి పాఠశాల వద్ద స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జెండాను ఎగరవేశారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నియోజకవర్గ ఇన్చార్జి టి.జగదీశ్వరి జెండాన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

గరుగుబిల్లి : స్థానిక మండల పరిషత్ అభివద్ధి కార్యాలయం వద్ద ఎంపిపి ఉరిటి రామారావు పతాకావిష్కరణ చేశారు. అలాగే రాయవలస గ్రామ సచివాలయంలో జడ్పీ వైస్ చైర్మన్ బాపూజీ నాయుడు, శాఖ గ్రంథాలయం వద్ద సర్పంచ్ కలిశెట్టి ఇందుమతి, నాగూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో సర్పంచ్ కేతిరెడ్డి శిరీష పతాకావిష్కరణ చేశారు. స్థానిక వైఎస్ఆర్ ఉద్యాన విశ్వ విద్యాలయం స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా అసోసియేట్ డీన్ ఇంచార్జి ఆర్.రాజ్యలక్ష్మి జాతీయ జెండాను ఎగురవేసి మాట్లాడారు.కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

గుమ్మలక్ష్మీపురం : 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మండలంలో వాడ వాడల ఘనంగా జరిగాయి. స్థానిక ఎంపిడిఒ కార్యాలయం ఆవరణంలో ఎంపిపి కె.దీనమయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే స్థానికప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ టి. శ్రీవరం, చింతలగూడ ఎయిడెడ్ పాఠశాలలో సర్పంచి బొత్తాడ గౌరీ శంకరరావు, ఎల్విన్ పేట సచివాలయం వద్ద సర్పంచి ఆర్ చైతన్య స్రవంతి జెండా ఆవిష్కరించారు. ఉత్తమ ఉద్యోగులను సన్మానించి బహుమతులు అందజేశారు. ఎల్విన్ పేట మైక్రో వాటర్ షెడ్ ఆధ్వర్యంలో ఎస్‌కె పాడు గ్రామ సమీపంలో సర్పంచి చైతన్య స్రవంతి, చెముడుగూడ ఎంపిటిసి మండంగి రమణ మొక్కలు నాటారు. మహాత్మా గాంధీ విగ్రహానికి సిఐ సత్యనారాయణ పూలమాలవేసి నివాళులు అర్పించారు. వర్తక సంఘం, ప్రభుత్వ కార్యాలయాలు, కళాశాలలు, పాఠశాలలు, సచివాలయాలు ఆవరణంలో జాతీయ జెండా ఎగరవేశారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచులు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

వీరఘట్టం : మండలంలోని వండవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో స్థానిక ఎమ్మెల్యే వి.కళావతి జాతీయ పతాకాని ఆవిష్కరించారు. రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ సిహెచ్ సత్యనారాయణ, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ ఎం.వెంకటరమణ, డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ సిహెచ్ సుధాకర్ రెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎం.కుమారస్వామి, వీరఘట్టం, బిటివాడ పిహెచ్‌సిల్లో వైద్యాధికారులు జనార్దన్‌రావు, మానస, మేజర్ పంచాయతీలో సర్పంచ్ పి.గౌరమ్మతో పాటు అన్ని పాఠశాలల్లో స్వాతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. వీరఘట్టంలోని శ్రీ గాయత్రి పాఠశాల, జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో 200 మీటర్ల గల జాతీయ త్రివర్ణ పతాకం, వివిధ రకాల వేషధారణతో విద్యార్థులను వాహనంపై ఎక్కించి మండల విద్యాశాఖ కార్యాలయం నుండి ప్రధాన రహదారి మీదుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అలాగే బిటివాడ ,నీలానగరం కంబర వలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు వివిధ రకాల విన్యాసాలు చేపట్టారు.

సాలూరురూరల్ : స్తానిక మండల పరిషత్ కార్యాలయంలో వైస్ ఎంపిపి రెడ్డి సురేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో ఎంపిపి జి.రాములమ్మ, ఎంపిడిఒ ఎ.రమాదేవి, ఎఎంసి చైర్‌పర్సన్ దండి అనంత కుమారి, వైస్ఎంపిపి సువ్వాడ గుణవతి, ఎపిఎం సింహాచలం, సిబ్బంది పాల్గొన్నారు. ఆంధ్రా ఒడిస్సా వివాదస్పద గ్రామాల్లోనూ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పట్టుచెన్నురు సర్పంచ్ సిదారపు కామీ, బెతురి, కార్యదర్శి కర్ర శ్రీను ఉపాధ్యాయులు గణేష్ విద్యార్థి విద్యార్దులు పాల్గొన్నారు

పాచిపెంట : మండలంలో వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద తహశీల్దార్ రాజశేఖర్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి బి.ప్రమీల, స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై ఫక్రుద్దీన్ జాతీయ జెండాను ఎగువేశారు. అలాగే చిన్న బజారు కూడలి వద్ద వైసిపి నాయకులు డోల బాబ్జీ, కొత్తవలస పాఠశాల వద్ద సర్పంచ్ ఇజ్జడ అప్పలనాయుడు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండలంలో పలు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు.



జెండా వందనం చేస్తున్న సబ్‌కలెక్టర్ నూరుల్‌కమర్

భామిని : మండలం లోని పాఠశాలలు, సచివాలయం, ప్రభుత్వ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవం వేడుకలు నిర్వహించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిపి తోట శాంతికుమారి సచివాలయం, లైబ్రరీ, పాఠశాలలో సర్పంచ్ లోపింటి రాజేశ్వరి, కె జి బి వి పాఠశాలలో చైర్మన్ పోతల చంద్రభూషణ, రెవెన్యూ కార్యాలయం వద్ద తహశీల్దార్ నీలపు అప్పారావు, మనుమకొండ ఆశ్రమం పాఠశాల వద్ద సర్పంచ్ కేశవ, పెద్దిదిమిలి సచివాలయం వద్ద పాశర్ల రామారావు, తోఫురానా శ్రీను, బిల్లుమడ సచివాలయం వద్ద సిగడానా రాజు జాతీయ జెండా ఎగురావేశారు. ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ రఘుపాత్రుని శివకుమార్ ఆధ్వర్యంలో స్వాతంత్ర వేడుకలు లో భాగంగా నిర్వహించారు.

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బైక్ ర్యాలీ

గుమ్మలక్ష్మీపురం : 77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని కేదారి పురం పంచాయతీలో సర్పంచి తులసమ్మ ఆధ్వర్యంలో సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, వార్డు మెంబర్లు, విద్యార్థులతో బైక్ ర్యాలీ నిర్వహించారు. ప్రతి గ్రామంలోని వీధుల్లో తిరుగుతూ జెండా ఎగరవేస్తూ స్వాతంత్ర్య గురించి, స్వాతంత్ర సమరయోధులు గురించి అందరికీ తెలియజేశారు. ప్రతి ఒక్కరిలో స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తి నిండాలని, మంచి పౌరులుగా గుర్తింపు పొందాలని ఉద్దేశంతో బైక్ ర్యాలీ నిర్వహించినట్లు పంచాయతీ కార్యదర్శి బి సురేష్ తెలిపారు.

మక్కువ: మండలంలోనిస్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక ఎంపిపి మర్రి పారమ్మ, జెడ్‌పిటిసిసభ్యులు శ్రీనివాసరావు, వైసిపి నాయకులు రంగనాయుడు, టిడిపి నాయకులు మావుడి ప్రసాదరావునాయుడు లు వివిధ కార్యక్రమాల్లో పాల్గొని జెండా వందన సమర్పణ కార్యక్రమం చేశారు. కార్యక్రమంలో స్థానిక తహశీల్దారు సూర్యనారాయణ, డిటి ఇబ్రహీం, ఎంపిడిఒ సూర్యనారాయణ, ఇఒపిఆర్‌డి డి.దేవకుమార్, ఎంఇఒలు సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, ఎస్ఐ పైడిరాజు ఆయా కార్యాలయాల్లో జెండాను ఆవిష్కరించారు.

జెండాకు అవమానం

పాలకొండ : 77వ స్వాతంత్ర్య వేడుకల్లో జాతీయ జెండాకు ప్రభుత్వ కార్యాలయంలో తీవ్ర అవమానం జరిగింది. అధికారులు తెలియక చేశారో, తెలిసి చేశారో తెలియదుగాని జెండాను మాత్రం అవమానపర్చారు. దీంతో చూసిన వారంతా ముక్కుమీద వేలేసుకుంటున్నారు. ఇదెక్కడో కాదు స్థానిక ఉపఖజానా కార్యాలయం దగ్గర జరిగింది. జెండా ఎగురవేయాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా తిరగేసి పెట్టడంతో చర్చనీయాంశమవుతుంది. ఉద్యోగులు తీరు పట్ల ప్రజలు అసంతృప్తి చెందుతున్నారు.



సీతానగరం జెండాకు వందనం చేస్తున్న తహశీల్దార్



సాలూరు ఎంపిడిఒ కార్యాలయంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు



వీరఘట్టంలో జాతీయ జెండాను ఊరేగిస్తున్న విద్యార్థులు



పాచిపెంటలో జెండాకు వందనం చేస్తున్న అధికారులు

మండలంలో పులి కలకలం..

ప్రజాశక్తి - గరుగుబిల్లి

మండలంలోని సీమలవానివలస, శివ్వాం గ్రామాల మధ్య పులి సంచరిస్తున్నట్టు తెలిసింది. దీంతో పులి అడుగులు గుర్తించిన అటవీశాఖ అధికారులు అందుకు సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్న ప్రజలకు తెలిపారు.

చంద్రబాబును కలిసిన వీరేష్‌చంద్ర దేవ్ , ప్రదీప్ దేవ్

ప్రజాశక్తి - కురుపాం

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు విశాఖ వచ్చిన నేపథ్యంలో మంగళవారం కురుపాం టిడిపి నాయకులు వైరచర్ల వీరేష్‌చంద్ర దేవ్, అతని తండ్రి, మాజీ ఎంపి ప్రదీప్ కుమార్‌దేవ్‌తో కలిసి మర్యాదపూర్వంగా కలిశారు. ఈ సందర్భంగా కురుపాం నియోజకవర్గ రాజకీయ పరిస్థితుల గురించి సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు గూర్చి చంద్రబాబు నాయుడువీరికి పలు సూచనలు సలహాలు అందించినట్లు తెలిపారు.



చంద్రబాబును కలిసిన వీరేష్, , ప్రదీప్‌దేవ్



రాష్ట్ర హోంశాఖా మంత్రి వనిత చేతులు మీదు ప్రశంసాపత్రాన్నిఅ ందుకుంట్ను కమిషనర్ రామప్పలనాయుడు, ఎఇ ఆనంద్, , ప్రజారోగ్య అధికారి మురళి, ఆర్ఐ నారాయణరావు

పలువురు మున్సిపల్ ఉద్యోగులకు పురస్కారాలు

ప్రజాశక్తి - పార్వతీపురం టౌన్

స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో కలెక్టర్ నిశాంత్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో రాష్ట్ర హెూం శాఖ మంత్రి తానేటి వనిత చేతుల మీదుగా పలువురు మున్సిపల్ అధికారులు, సిబ్బంది పురస్కారాలను అందుకున్నారు. మున్సిపల్ కమిషనర్ జె.రామ అప్పలనాయుడుతో పాటు ఎఇ జి.ఆనంద్, టౌన్ ప్లానింగ్ అధికారి పి.కనకారావు, ప్రజారోగ్య అధికారి సిహెచ్.మురళి, ఆర్ఐ టి.నారాయణరావు ప్రశంసా పత్రాలను అందుకున్నారు. వీరిని స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు, మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్ పర్సన్లు కౌన్సిలర్లు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని సేవలందించి ప్రశంసలు పొందాలని ఆకాంక్షించారు.

ఐటిడిఎలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

198 మంది ఉత్తమ అధికారులకు ప్రశంసలు

ప్రజాశక్తి - సీతంపేట

స్థానిక ఐటిడిఎలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పిఒ కల్పనా కుమారి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు పోలీసులచే గౌరవ వందనం స్వీకరించారు. మీటింగ్ హాల్లో విద్యార్థుల సంస్కతి కార్యక్రమాలు తిలకించారు విద్యార్థులు గాంధీజీ, అల్లూరి సీతారామరాజు ప్రముఖులు వేషధారణలో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వి కళావతి, మాట్లాడుతూ గిరిజన అభివద్ధి కోసం ప్రభుత్వం పెద్దపేట వేస్తుందని అన్నారు. పిఒ కుమారి మాట్లాడుతూ గ్రామాల్లో ఇప్పటికే రహదారులు,తాగునీటి సమస్య వంటివి పరిష్కారానికి చర్యలు చేపట్టామని అన్నారు. అనంతరం ఐటిడిఏ పరిధిలో వివిధ శాఖల్లో ఉద్యోగాలు నిర్వహిస్తున్న ఉత్తమ అధికారుల సేవలు గుర్తించి పిఒ, ఎమ్మెల్యే వి.కళావతి చేతుల మీదుగా 198మందికి అవార్డులు అందించారు. కార్యక్రమంలో ఎపిఒ రోషిరెడ్డి, డిడి బి శ్రీనివాసరావు, ట్రైబల్ వెల్ఫేర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సింహాచలం, డిప్యూటీ డిఇఒ లిల్లీ రాణి, డిప్యూటీ డిఎంహెచ్ఒ చిరంజీవి సూపర్డెంట్ దేశ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రశంసాపత్రాన్నిఅ ందుకుంట్ను జిసిసి డిఎం సంధ్యారాణి



జెండాను ఎగురవేస్తున్న పిఒ కల్పనాకుమారి

రక్తదాన శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-పాలకొండ రూరల్

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక ఏరియా ఆస్పత్రిలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ నాగభూషణరావు ఆధ్వర్యంలో చేపట్టిన శిబిరానికి విశేష స్పందన వచ్చింది. సీతంపేట ఎస్ఐ నీలకంఠారావు తో పాటు ఫైర్ కానిస్టేబుల్ జగదీశ్వరరావు, రక్తదానం చేశారు. అలాగే పాలకొండ పట్టణానికి దివ్యాంగుడు నాగేంద్ర రక్తదానం చేసి ప్రత్యేకత చాటుకున్నారు. సుమారు 50 మంది రక్తదానం చేశారు.కార్యక్రమంలో వైద్యులు రవీంద్రకుమార్, శివప్రకాష్, నర్సింగ్ సూపరింటిండెంట్ సోఫియా, కమల, సత్యంనాయుడు, మహేష్, రమేష్ తదితరులున్నారు.

ఆ రెండు కార్యాలయాలు వేడుకలకు దూరం

ప్రజాశక్తి - వీరఘట్టం

స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా మంగళవారం అన్ని కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ పతాకాలతో రెపరెపలాడుతుంటే స్థానిక ఉపాధిహామీ, మండల మహిళా సమైక్య కార్యాలయాల్లో మాత్రం జెండా ఎగురవేయలేదు. దీంతో పలువురు నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి.